



# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024

4 పేజీలు






# జనసేనలో చేరిన సామినేని ఉదయభాను

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

జగ్గయ్యపేట సెప్టెంబర్ 26 మనం న్యూస్ : జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానును జన సేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో సామినేని ఉదయభానుకు పవన్‌కళ్యాణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సామి నేని ఆలింగనం చేసుకొని తన ఆత్మీయ తను పవన్ కళ్యాణ్ చాటారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను పవన్ కళ్యాణ్‌కు కనకదుర్గ అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. సామినేని ఉదయభానుతో పాటు వారి సోదరులు రవిచంద్ వారి కుమారుడు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్‌లతో పవన్ కళ్యాణ్ ఫోటోలు దిగారు.పార్టీలో చేరిక అనంతరం పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు అభిమానుల కోరిక మేరకు అభిమానులు

(మిగతా 2లో..

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ లక్ష్మి



**ఏలూరు, సెప్టెంబర్, 26 మనం న్యూస్ :** పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌గా నియమితులైన వి.శ్రీలక్ష్మి గురువారం రెవిన్యూ అతిథి గృహంలో గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథిని పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరించాలన్నారు. గోనెసంచులు, రవాణా వాహనాలు, తదితర సమస్యలు తలెత్తకుండా ధాన్యం సేకరించాలని, తేమ శాతం లెక్కింపు, ధాన్యం సేకరణ, తదితర అంశాలలో సిబ్బందికి శిక్షణ అందించి ధాన్యం సేకరణ ప్రక్రియను నిర్వహించాలని శ్రీలక్ష్మిని మంత్రి పార్థసారథి ఆదేశించారు.

# సీఎం సహాయ నిధికి కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.కోటి విరాళం

గాంధీనగర్, సెప్టెంబర్ 26 మనం న్యూస్ : వరద బాధితులకు సహాయమందించేందుకు కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఏపీ సీఎం సహాయ నిధికి ఒక కోటి రూపాయల విరాళాన్ని సంస్థ అందజేసింది. కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఎండీ కె.ఎం.వి. ప్రసాద్ రావు, డైరెక్టర్ పృథ్వీరామ్ గురువారం నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. వరద బాధితుల సహాయార్థం భారీ మొత్తాన్ని విరాళంగా అందజేసిన కేఎంవీ సంస్థ ప్రతి నిధులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు. విపత్తు సంభవించిన వెంటనే స్పందించిన కేఎంవీ.. ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు తక్షణ సాయమందించేందుకు స్థానిక అధికారులతో కలిసి పనిచేసింది. అవసరమైన వనరులను యుద్ధప్రాతిపదికన సమీకరించుకుని కార్యక్షేత్రంలోకి దిగి బాధితులకు ఆపన్నహస్తమందించింది. ఊహించని విపత్తు కారణంగా సర్వం కోల్పోయిన ప్రజల కష్టాలు తమ హృదయాన్ని కలచివేశాయని, వారిని ఆదుకోవడం తమ కర్తవ్యంగా భావించి సహాయ చర్యలను చేపట్టామని కేఎంవీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఎండీ కె.ఎం.వి. ప్రసాద్ రావు తెలియజేశారు. ఆ క్రమంలోనే, ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక కోటి రూపాయల విరాళాన్ని అందజేశామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్రం ఈ విపత్తు నుంచి త్వరగా కోలుకుని అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలని, టిప్పర్లకు జీపీఎస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇసుక రవాణాకు వినియోగించే టిప్పర్ల రిజిస్ట్రేషన్‌కు వెంటనే దరఖాస్తు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.



## ఇసుక రవాణాకు సంబంధించిన వాహనాల రిజిస్ట్రేషన్‌కు

# వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం, సెప్టెంబర్ 25, మనం బ్యూరో : బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి టిప్పర్ల యజమానులతో సమావేశమై ఇసుక రవాణాకు వాహనాల రిజిస్ట్రేషన్స్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంలో భాగంగా ఇంటికి ఇసుక డోర్ డెలివరీ చేసే టిప్పర్లు డిపాజిట్ చెల్లించడం, అఫిడవిట్ రూపంలో ఒప్పందం చేసుకోవడం వంటివి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. ఇసుక రవాణాలో వినియోగదారులకు ఏ విధమైన ఇబ్బంది లేని విధంగా ఇసుక రవాణా వెంటనే చేపట్టాలని టిప్పర్ల యజమానులను జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, ఆర్డీవో పి.ఉమామహేశ్వరరావు, జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి జి. జయ ప్రసాద్, టిప్పర్ల యజమానుల సంఘాలకు చెందిన రావూరి రాజా, బండారు సత్తిబాబు, కౌరు నాగరాజు, కోలా సత్యనారాయణ, బండారు శ్రీనివాస్, యాతం గణపతి, ముచ్చర్ల వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన సామినేని ఉదయభాను

(మొదటిపేజీ తరువాయి)



కార్యకర్తలను కలిసేందుకుపవన్ కళ్యాణ్‌ను సామినేని ఉదయభాను కార్యాలయం బయటకు తీసు కొని వచ్చారు. ఈ సందర్భంగా భారీ గజమాలను క్రేన్ సహాయంతోపవన్ కళ్యాణ్‌కు వేసేందుకు కార్యకర్తలు అభిమానులు తీసుకొని వచ్చారు. పార్టీలో చేరిన సామినేని ఉదయభాను బాలినేని శ్రీనివాసరెడ్డి కిలారి రోశయ్య తదితర నేతల కార్యకర్తల అభిమానులకు పవన్ కళ్యాణ్ అభివాదం చేశారు.

## ఎస్ఐపీలపై వైట్ఓక్ క్యాపిటల్ ఏఎంసీ నివేదిక

**గాంధీనగర్, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** ఎస్ఐపీలను మార్కెట్ సైకిల్ ఎగువన ప్రారంభించడం లేదా దిగువన ప్రారంభించడంలలో ఏది మంచిది? అనే శీర్షికతో వైట్ఓక్ క్యాపిటల్ ఏఎంసీ మునుపటి ఎస్ఐపీ నివేదికను కొనసాగిస్తూ, కంపెనీ ఎస్ఐపీపై మరింత వివరంగా నివేదించింది. మార్కెట్ సైకిల్ దిగువన ప్రారంభమైన ఎస్ఐపీలకు రాబడి శాతం స్వల్పంగా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఎగువన ప్రారంభమైన ఎస్ఐపీలకు రూపాయి టర్మ్ (వెల్త్ క్రియేషన్)లో సంపూర్ణ లాభం చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. ఎస్ఐపీను ఆలస్యంగా ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో కాస్ట్ ఆఫ్ డిలే భారీగా ఉంటుంది. మార్కెట్ దిగువ స్థాయికి చేరుకోవడానికి ఎంత ఎక్కువ సమయం పడుతుందో, మిగిలిన అన్ని విషయాలను స్థిరంగా ఉంచే కాస్ట్ ఆఫ్ డిలే" అంత ఎక్కువగా ఉంటుంది. మీరు ఎగువన ప్రారంభించారా లేదా దిగువన ప్రారంభించారా అనే దానితో సంబంధం లేకుండా రాబడి శాతం యొక్క స్వల్ప వ్యత్యాసం కూడా దీర్ఘకాలికంగా తొలగిపోతుంది. గత పనితీరు భవిష్యత్తులో నిలకడగా ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. అలాగే భవిష్యత్తు రాబడులకు గ్యారంటీ కాదు. ఇండెక్స్ పనితీరు స్కీమ్ పనితీరును సూచించదు. అని సదరు నివేదిక వెల్లడించింది.

## నర్సరీలో "ఆపరేషన్ చిరుత"



**• 60 మంది ఫారెస్ట్ బృందం • 20 ట్రాప్, సీసీ కెమెరాలు, రెండు బోన్లు ఏర్పాటు**
**• ఇళ్ల సమీపంలోనే చిరుత కదలికలు • సందర్శకుల తాకిడితో ఇబ్బందులు**







**రాజమండ్రి, సెప్టెంబర్ 26 మనం ప్రతినిధి :** చిరుత పులి కదలికలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తుంది. గురువారం కూడా తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక గ్రామం చెంతనే పాద ముద్రలు కనిపించాయి. చెక్కపల్లి వారి వీధి ఎదురుగా గల ఓ నర్సరీలో గుబురుగా ఉన్న టేకు చెట్లు వద్ద కు చిరుత చేరింది. గురువారం తెల్లవారుజాము నుంచి దాని కదలికలు ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. ఇళ్లకు సమీ పంలో ఈ చిరుత ఉండడంతో ఆ ప్రాంత వాసుల్ని భయాందోళనలకు గురిచేస్తుంది. అయితే ఈ ప్రాంతం నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ చిరుతను పట్టుకోడానికి ఫారెస్ట్ అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల ఫారెస్ట్ అధికారులు ఎస్.భరణి, ఎమ్.వి. ప్రసాదరావుల ఆధ్వ ర్యంలో ఈ ఆపరేషన్ జరుగుతుంది. చిరుత కదలికలు ఉన్న ప్రాం తాన్ని 20 ట్రాప్, 4 సోలార్ సిసి కెమెరాలు తో రౌండప్ చేసారు. అలాగే రెండు బోన్లను ఏర్పాటు చేసి వాటిలో చిరుతకు ఎరగా మేక, పంది పిల్లలను ఉంచారు. మూడు రోజులుగా ఈ చిరుత ఏ జంతువును చంపి ఆహారం తీసుకున్న ఆనవాళ్లు అధికారులకు ఎక్కడా కనిపించలేదు. దీంతో ఎట్టి పరిస్థితుల్లో ఈ రాత్రికి ఆహారం కోసం ఈ బోన్‌లోకి వెళ్లి చిక్కుతుందనే ధీమాతో ఉన్నారు. ఇక్కడి నుంచి తప్పించుకుంటే మళ్లీ ఈ చిరుత కదలికలు గుర్తించి పట్టుకోవడం చాలా కష్టం అవుతుంది.

**నర్సరీ పనులు చేయడానికి సాహసించని కూలీలు :** నిత్యం వేలాదిమంది కూలీలతో కళకళలాడుతూ ఉండే నర్సరీలన్ని వెలవల పోతున్నాయి. ఈ చిరుత భయంతో పనులకు వెళ్లడానికి ఎవరూ సాహసించడం లేదు. బుధవారం ఎవరు పనిలోకి వెళ్ళద్దని అధికారులు, నర్సరీ అసోసియేషన్ వారు ముందుగానే హెచ్చరించారు. అయితే గురువారం కొన్ని జాగ్రత్తలు తీసుకుని గుంపు గుంపులుగా నర్సరీ పనులకి అనుమతించినప్పటికీ చాలామంది కూలీలు ఈ చిరుత భయంతో ఇంటికే పరిమితం అవుతున్నారు. దీంతో అనేక రాష్ట్రాలకు మొక్కలు ఎగుమతులు నిలిచిపోయాయి. అయితే ఈ పరిస్థితి కొనసాగితే నర్సరీ వ్యవస్థకు తీరని నష్టం కలుగుతుంది. కాబట్టి కూలీలు, నర్సరీ రైతులు ఈ చిరుత బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే దానిపై ఫారెస్ట్ అధికారులు అవగాహన సదస్సులు పెట్టడమే గాక కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తున్నారు. అలాగే కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ ఆధ్వర్యంలో గ్రామం అంతా మైకుల ద్వారా ముమ్మరంగా ప్రసారం చేపడుతున్నారు. ప్రజలు రాత్రిపూట ఇంటి నుంచి బయటకు రాకూడదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం చిరుత ఉన్న ప్రాంతంలో ప్రజలు ఎవరు మైకులు పెట్టకుండా చిరుత చిక్కేవరకు జాగ్రత్త వహించాలని సర్పంచ్ రాంజీ సూచించారు. అలాగే మండల పరిషత్ అధ్యక్షులు వెలుగుబంటి సత్య ప్రసాద్ కూడా గురువారం ఫారెస్ట్ అధికారులతో చర్చించి చిరుత పట్టుకునే ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే మండలంలో మహిళా పోలీసులు అందర్నీ ఈ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు డ్యూటీ లు వేయించారు.

**ఆలమూరు, మండపేట ప్రాంతాలను అప్రమత్తం..** ప్రస్తుతం చిరుత ఉన్న ప్రాంతాన్ని ఆనుకుని అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఆలమూరు, మండపేట మండలాలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో కూడా నర్సరీలు విస్తరించి ఉన్నాయి. కావున ఈ రెండు జిల్లాల కలెక్టర్ల ఆదేశాల మేరకు అటవీ శాఖ అధికారులు తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు చిరుత ఎదురవుతే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేదానిపై అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు ఈ చిరుతను పట్టుకునే పనిలో ఉన్నారు.

## సర్వసభ్య సమావేశంలో రైతులు, కౌలురైతులు సమస్యలపై స్పదించిన అసిస్టెంట్ రిజిస్ట్రార్ వీ.వీ.నాగేశరరావు



**ముదినేపల్లి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** పెద్ద పాలపర్రు గ్రామంలో సహకార సొసైటీ బ్యాంకు నందు నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా చల్లగుల్ల ఆదిత్య చౌదరి,గ్రామ సర్పంచ్ గంటా రాకేష్, ఉప సర్పంచ్ గన్నమనేని వెంకటేశ్వరరావు, ఎలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, అధ్యక్షతన నిర్వహించినారు. గ్రామంలోని రైతులు, కౌలు రైతులు పాల్గొని ఎల్.టీ.లోన్, డివిడెంట్‌లు ఇప్పించాలని సొసైటీ ద్వారా తోలిన ధాన్యానికి కొంతమంది రైతులకు డబ్బులు అంది ఉండలేదని ,మిల్లర్లు డబ్బులు ఇవ్వటం లేదని ఈ విషయము బ్యాంక్ సెక్రటరీ మల్లేశ్వరికి పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవటం లేదనిబ్యాంకులో రుణముల పొందిన మరణించిన రైతులు మరియు కౌలు రైతులకు మట్టి ఖర్చులకు డబ్బులు ఇవ్వకుండా దాటవేస్తున్నారని తోలిన ధాన్యానికి ప్రభుత్వం ద్వారా వచ్చిన సంచుల ధనాన్ని తమ తమ ఖాతాలకు జమ చేయడం లేదని రుణములు తీసుకోవడానికి వచ్చిన రైతుల వద్ద నుండి బ్యాంకు పాస్ పుస్తకాలు,దస్తావేజులు, తీసుకొని లోనులను మంజూరు చేయకుండా జాప్యం చేస్తున్నారని,లోనులు చెల్లించిన వారికి ఇవ్వవలసిన పాస్ పుస్తకాలు,డాక్యుమెంట్లు, ఇవ్వటం లేదని ఉన్నతాధికారుల కార్యాలయం వద్ద ఉన్నాయి అని చెప్పుతూ దాటవేస్తున్నారని ముందుగా వరస ప్రకారం ధాన్యం తోలిన గ్రామ రైతులకు సంచుల నిమిత్తం రావలసిన రొక్కమును పెండింగ్లో పెడుతున్నారని వెనక తోలిన ఎన్నారై రైతుకు సంచులు డబ్బులు జమ చేశారని,వివిధ అధికార కార్యాలయాలకు రైతులను తిప్పుతూ బాధపేడుతున్నారని,సీసీ కెమెరాలు ఇంస్టాల్ గా యాక్సెస్ చేసి సెక్రటరీ ఆధీనంలో కాకుండా కొంతమంది అనుకూలురికి కూడా లింక్ పాస్ వర్డ్ చెప్పి ఆక్టివేట్ చేసి ఆఫీస్ కార్యాలయాల్లోని విషయాలు బయటకు తెలియచేయటానికి కొంతమం దికి సహకరిస్తున్నారని తీవ్రఆవేదనలను వ్యక్తపరిచారు ఈ విషయంపై అసిస్టెంట్ రిజిస్టర్ మరియు అఫీషియల్ పర్సనల్ ఇన్చార్జ్ అయినటువంటి వి.వి. నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి వున్నతాధికారులకు తెలియ పరిచి తగిన చర్యలు తీసుకుంటామని నాయకులకు రైతులకు హామీని ఇచ్చారు తదనంతరం సొసైటీ బ్యాంక్ అధికార సిబ్బందికి కౌలు రైతులకు ,రైతులకు రావల సిన బకాయలపై తక్షణమే చర్యలు తీసుకుని వారికి ఇవ్వవలసిన డబ్బులుని త్వరితంగా ఇప్పించుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు ఈ కార్య క్రమంలో గ్రామ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సహకారంతో

## వరద బాధితులకు బియ్యం, నూనె, దుప్పట్లు పంపిణీ

**బాధితులకు అందించిన శ్రీరామ్ ధనుంజయ చినబాబు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర**

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆర్టీసీ కాలనీ వాసులకు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ సహకారంతో బియ్యం నూనె దుప్పట్లను యువనేత నియోజకవర్గ సమన్వయకర్త శ్రీరామ్ చినబాబు ,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర చేతుల మీదుగా అందించారు. పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఇటీవల వరదలు వచ్చిన కారణంగా అధికారుల అలసత్వంతో వరద నష్ట నమోదులో ఆలస్యం జరగడం వల్ల ప్రభుత్వం నుండి నిత్యవసర సరుకులు అందలేదు.

దీంతో వార్డు నాయకులు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురావడంతో స్పందించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సహకారంతో దాతల వితరణతో కాలనీవాసులకు బియ్యం, నూనె, దుప్పట్లు శాసనసభ్యుల సోదరులు శ్రీరామ్ ధనుంజయ చినబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రలు గురువారం పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో 9వార్డ్ కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, మైనేని రాధా, వార్డ్ నాయకులు గద్దం రాంబాబు యాదవ్, యమర్తి బోస్ యాదవ్, ఇంటూరి సాయి, వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్వేయర్‌గా వీరస్వామి సేవలు అభినందనీయం




**తాళ్లపూడి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** తాళ్లపూడి నుండి; బదిలీ పై వెళ్తున్న మండల సర్వేయర్ కుంజా వీరాస్వామి; సేవలు అభినందనీయం అని తహసీల్దార్ రవీంద్రనాథ్ అన్నారు. వీడ్కోలు సమావేశం తహసీల్దార్ కార్యాలయం లో; జరిగినది. సర్వే అసిస్టెంట్స్ ఏర్పాటు చేసిన సమావేశం ను ఏ.యస్. ఓ జోడాల ప్రారంభించి వారు ప్రస్తుతం ఉన్న సర్వే అసిస్టెంట్స్‌కి గురువు అని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ భారతి మాట్లాడుతూ రీ సర్వేలో పగలు రాత్రి భేదం లేకుండా పని చేసిన వీరాస్వామిని అందరం గుర్తు పెట్టుకుంటాం అని అన్నారు. ఆర్.ఐ కిషోర్ మాట్లాడుతూ సర్వేయర్ తన పని చేసుకుంటూ అందరినీ కలుపుకుపోయిన మంచి వ్యక్తి అని అన్నారు. సర్వే అసిస్టెంట్; వినీల్ భావోద్వేగానికి గురై తన తండ్రి లా భావిస్తూ జీవితం లో గుర్తు పెట్టుకుంటాను అని అన్నారు. అంబిక, ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మా గురువును ఎన్నటికీ మర్చిపో లేము అని అన్నారు. సర్వేయర్ వీరస్వామిని; శాలువాలతో, పూల దండలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో సర్వే సహాయకులు ఇందు, నాగేంద్ర, మణికంఠ మరియు గ్రామ రెవెన్యూ అధికారులు కావూరి, సంజీవ రావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## హెచ్ఐవి సోకకుండా అవగాహన కార్యక్రమం




**ముదినేపల్లి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** హెచ్ఐవి సోకకుండా తగు జాగ్రత్తలు పాటించి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ క్లస్టర్ లింక్ వర్కర్ సిహెచ్ నాగలక్ష్మి అన్నారు. మండలంలోని వడాలి గ్రామంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైంగిక సంబంధాలు, సురక్షితం కానీ సూదులు సిరంజీలు వాడడం, సురక్షితం కానీ రక్తం ఎక్కించడం ద్వారా ఈ వ్యాధులు సోకుతాయన్నారు. తల్లిదండ్రుల నుండి పుట్టబోయే బిడ్డకు వ్యాధి సోకుతుంది అన్నారు. టీబి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జగదీశ్వరి, సచివాలయ మహిళా కార్యదర్శి విశాలాక్షి , ఆశ వర్కర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న చిన్నారులు



**తాళ్లపూడి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం తాళ్లపూడి మాంటిస్సోరి విద్యాసంస్థలో ఆరవ తరగతి చదువుచున్న అన్నదేవరపేట గ్రామానికి చెందిన పిట్టా నిత్యా వాస్; మూడవ తరగతి చదువుతున్న పిట్టా రియా వాస్ వీరిద్దరు అక్కాచెల్లెళ్ళు,; తల్లిదండ్రులు ఇవ్వగా కిడ్డి బ్యాంక్ లో దాచుకొన్న రెండు వేల ఐదు వందలు రూపాయలను ఆ స్కూల్ కరస్పాండెంట్ అయిన వి.వి అనిష్ కు అందచేసారు. ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్లు తోటి విద్యార్థిని, విద్యార్థులను అలాగే ప్రజలందరు కూడా స్పందించి విజయవాడ వరద బాధితులకు సహాయ, సహకారాలు అందజేసి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు వై.సి.పి నాయకులు పిట్టా శ్రీనివాస్, సతీమణి అనందకుమారి పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటకశాఖ డైరెక్టర్‌గా కో కన్వీనర్ కొడాలి వినోద్



**ముదినేపల్లి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** ముదినేపల్లికి చెందిన టిడిపి నియోజకవర్గ కో కన్వీనర్ కొడాలి వినోద్ కు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి అధిష్టానం ఇవ్వడం పట్ల నియోజకవర్గ టిడిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, రాష్ట్ర తెలుగురైతు ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్ రావు, సర్పంచ్లు పరసా విశ్వేశ్వరరావు, జాస్తి రాజా, రాష్ట్ర రైతు నాయకులు పోసిన పాండురంగారావు పలువురు నాయకులు వినోద్‌ను ఇంటి వద్ద కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

## చాకలి ఐలమ్మ 129వ జయంతి



**మైలవరం, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు, దోపిడీ దొరలు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమాలు రెండు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. 1885 సెప్టెంబర్ 26వ తేదీన చిట్యాల ఐలమ్మ జన్మించి, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో దోపిడీ వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి, నేడు తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే నిర్వహిస్తూ, కోటి మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా నామకరణ చేయటం గర్వకారణం అని ప్రసంగించారు. స్థానికంగా పంచాయతీ గెస్ట్ హౌస్ వద్ద, నూజివీడు రోడ్ లోని ఆటో స్టాండ్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నూజివీడు రోడ్ లోని ఆటో స్టాండ్ వద్ద ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆటో కార్మికులకు, పాదచారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బుద్ధవరపు వెంకటరావు, నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు తాళ్లూరి శేషగిరిరావు, రజక సంఘం అధ్యక్షులు మల్లెల రాధాకృష్ణ, ఆరో వార్డు పంచాయతీ సభ్యులు మల్లెల దుర్గారావ్మ్మ రాచూరి కృష్ణ, మోదుగ పరపు నాగేశ్వరరావు, డి.వీరభద్రరావు, బిజెపి నాయకులు జుజ్జవరపు నరేంద్ర, నియోజకవర్గం రజక సంఘం నాయకులు బుద్ధవరపు గోపాల్ రావు, చంద్రగూడెం రజక సంఘం ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీనివాసరావు, సూరాయి పాలెం గ్రామ రజక నాయకులు జూపల్లి నాగబాబు, గణపవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో గురువారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతులు మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత మూడునర్ర సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ, జెవి సుబ్బయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె ఉప్పల పద్మజల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, దత్తి జ్యోతి, పబత్తి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

- పేదలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం, సెప్టెంబర్ 26 మనం ప్రతినిధి :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్యం రీఎంబర్స్మెంట్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామానికి చెందిన మెర్ల చంద్రావతికి రూ.40 వేల రూపాయల చెక్కును స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు అందజేశారు. గతంలో ప్రమాదవ శాత్తూ గాయపడి వైద్యం చేయించుకున్న ఖర్చులు తిరిగి రావడంతో చంద్రావతి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, సత్యానందరావు కు ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గానికి సంబంధించి దరఖాస్తు చేసిన వాటిలో మొదటిగా వచ్చిన చెక్కును చంద్రావతికి అందించామని, పేదలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుం టుందని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెర్ల రాము, గ్రామ టిడిపి అధ్యక్షులు మల్ల వరపు నాగరాజు, మెర్ల లక్ష్మిపతి, గుండుబోగుల రామకృష్ణ, కొమ్మర వీర రాఘవులు, మెర్ల అప్పన్న, మెర్ల సూరిబాబు, మెర్ల వెంకటేశ్వరరావు, మెర్ల అప్పన్న సూర్యరావు, మెర్ల వెంకటేశ్వర్లు, దేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పటికబెల్లంతో ఎమ్మెల్యే సత్యానందరావుకు తులాభారం



**ఆలమూరు, సెప్టెంబర్ 26, మనం ప్రతినిధి :** కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ శివాలయంలో పటికబెల్లం తులాభారం నిర్వహించారు. సత్యానందరావు విజయం సాధించాలని ఎన్నికల ముందు మొక్కుకున్న మొక్కు మేరకు ఈ తులాభారం చేసినట్టు తులాభారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర కనకయ్య తెలిపారు. అలాగే 108 కొబ్బరికాయల మొక్కును కూడా తీర్చుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, మెర్ల గోపాలం, సూరనీడి సత్య, బల్ల హరికృష్ణ, జంపోలు వెంకటరావు, ఆకుల రామకృష్ణ, సాకుముల రాముడు, సుంకర సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ అంగన్వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్ రైల్వే స్టేషన్ దగ్గర అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషక మాసోత్సవ వేడుకలు గన్నవరం ఐ.సి.డి.ఎస్, సూపర్వైజర్ కొండవీటి ధనలక్ష్మి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలలకు అన్న ప్రాసనలు, గర్భిణీ స్త్రీలకు శీమంతాలు, జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిపల్లి కమలా బాయ్, అంగన్వాడీ టీచర్లు సీతాకుమారి, లక్ష్మీ కుమారి, ధనలక్ష్మీ, పున్నమ్మ, దుర్గ,హెల్పర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్వాడీ బాలలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తెలగంశెట్టి



**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** కొత్త మూలపేట (ఎస్సిజెడ్) గ్రామానికి చెందిన కొత్తపల్లి కుమారి గత నాలుగు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతూ ఆకస్మికంగా గత వారం రోజులు క్రితం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మరణించిన కుమారి కుటుంబ సభ్యులకు తన సొంత నిధులతో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన కుమారి భర్త బుజ్జయ్య గత కొద్ది సంవత్సరాల క్రితం మరణించారని కొంతకాలానికి ఈమెకు కిడ్నీ సమస్యలు రావడంతో గత నాలుగు సంవత్సరాలుగా వైద్య నిమిత్తం హాస్పిటల్కి తిరుగుతూ ఉన్న ఇల్లు అమ్ముకుని వైద్య ఖర్చులకు ఖర్చు పెట్టారని ప్రస్తుతం ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని పెద్ద కుమార్తె వయసు 21 చిన్న కుమార్తె వయసు 19 వీరిద్దరూ ప్రస్తుతం వారి పెద్దమ్మ దగ్గర ఉంటున్నారని ఆ ఉంటున్న ఇల్లు అద్దె ఇల్లని తల్లిదండ్రులు లేకపోవడంతో ఆ చిన్నారులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఈ విషయాన్ని జనసేన పార్టీ పిఠాపురం నియోజవర్గం ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ద్వారా బాధిత కుటుంబాన్ని ఆదుకునే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన వెంట జనసేన పార్టీ కార్యకర్తలు బొజ్జ రాంప్రసాద్, కాళ్ళ రాజు, శ్రీనివాసరావు , సూర్యచంద్ర ,రాజేష్, జగదీష్ ,సునీల్ , కృప ,శ్రీను ఎస్ సి జెడ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాది మంచి ప్రభుత్వమని ప్రజలే చెబుతున్నారు





**జగ్గంపేట, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అద్భుతమైన పరిపాలన అందించారని, "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజలే చెబుతున్నారని శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. గురువారం గోకవరం మండలం, రంప యర్రం పాలెం గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసి ఇంటింటికి స్టిక్కర్లు అతికించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రంప యర్రం పాలెం గ్రామ అభివృద్ధికి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక వసతులు కల్పించడానికి 50 లక్షల రూపాయలు శాంక్షన్ చేస్తున్నానని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి రూ.250 లెక్కన ఫించను పెంచారని, కానీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఇచ్చిన మాటని తప్పకుండా ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు. ఇందులో భాగంగా రూ.3 వేలు పింఛన్లు రూ.4 వేలకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6 వేలు పింఛన్ ఇస్తున్నామన్నారు. అదే విధంగా నిరుద్యోగు యువత కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 1వ తేదీనే ఉద్యోగస్తులందరికి జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏరోజు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితిలో ఉద్యోగులు పని చేశారన్నారు.

ముఖ్యంగా ప్రభుత్వ ఖజానా ఖాళీ అయినా, రూ.10 లక్షల కోట్లు అప్పులో ఉన్నా, 1వ తేదీనే ఉద్యోగులకి జీతాలు, ఫించను దారులకు ఫించన్ల పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని ప్రశంసించారు. అదేవిధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నారన్నారు.

పేదవాడు 5 రూపాయలకే కడుపు నిండా భోజనం చేసే అన్న క్యాంటీన్లను మూయించి 2 లక్షల 25 వేల మంది పేదల నోటికాడ కూడు తీయించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అయితే చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేసిన ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ఇలా అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అద్భుతమైన పరిపాలన అందించారని తామంతా సంతోషంగా ఉన్నామని ప్రజలే చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రంపయ ర్రంపాలెం, నాయకులు, ప్రజలు గోకవరం మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్ ఈ జెడ్ రైతులు, ప్రజలు మోసపోయి నేటికి 20 ఏళ్లు



**కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌కి వినతి పత్రం అందించిన కె ఎస్ ఈ జెడ్ ప్రజలు**

**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** యు కొత్తపల్లి మండలం తొండంగి మండలం పరిధిలో 10500 ఎకరాల భూమిని కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండల పేరుతో 2005 సంవత్సరంలో పరిశ్రమల కోసమని రైతుల వద్ద నుంచి బలవంతంగా సేకరించి ఎకరాకు మూడు లక్షలు తదుపరి 2 లక్షలు పరిహారంగా చెల్లించారు సేకరించిన భూములలో పరిశ్రమలు స్థాపించి భూములు కోల్పోయిన రైతులకు రైతులపై ఆధారపడ్డ రైతు కూలీలకు ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగమును కల్పిస్తామని మీరు జీవిస్తున్న ఈ జీవితం కన్నా మెరుగైన జీవన ప్రమాణాలతో మంచి భవిష్యత్తును ఇస్తామని పిల్లల్ని చదివిస్తామని కాలేజీలో యూనివర్సిటీలో కట్టిస్తామని నమ్మబలికారు వారి మాటలను నమ్మి ప్రజలు రైతులు మోసపోయారు నేటికీ 20 సంవత్సరాలు కావస్తున్న వాళ్ళు ఇచ్చిన హామీలను అమలుపరచలేదు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ భూములు నమ్ముకుంటూ కోట్లాది రూపాయల లాభాలను సంపాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో రమణక్కపేట శ్రీరాంపురం పొన్నాడ మూలపేట తదితర గ్రామాల చిన్న సన్నకారు రైతులు ఈరోజు కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ గారిని కలిసి న్యాయం చేయమని వినతిపత్రం అందజేశారు తర్వాత కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ గారిని కలిసి సమస్యలను వివరించి ఆదుకోవాలని రైతులు కోరారు జిల్లా కలెక్టర్ వారు ఒక 15 రోజుల సమయంలో మీ సమస్య పైన కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి యాజమాన్యంతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు అనంతరం రైతులు మీడియాతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో పొన్నాడ మాజీ సర్పంచ్ కోరిన వెంకటరమణ మూలపేట మాజీ సర్పంచ్ ముప్పాకు కాజులూరు యేసు రెడ్డి వడ్డీ రాజేష్ మాత విజయ కుమారి బెలుగు సుబ్బారావు తదితర రైతులు పాల్గొని ఈ క్రింది డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఒకటి ప్రతి రైతు కుటుంబానికి ఎకరాకి రెండు సెంట్లు అభివృద్ధి చేసిన భూమిని జీవనోపాధి నిమిత్తం కల్పించ కేటాయించాలని రెండు రైతులు వద్ద తీసుకున్న భూమికి ప్రతి ఎకరాకు అదనపు నష్టపరిహారం కింద పది లక్షల రూపాయల చెల్లించాలని మూడు ప్రతి రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగమును వెంటనే ఇవ్వాలని లేదంటే ఉద్యోగం ఇచ్చేవరకు నిరుద్యోగ భృతి నెలకు పదిహేను వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## విచ్చలవిడిగా ఎర్రమట్టి రవాణా





- రెక్కలు విప్పిన మట్టి మాఫియా
- అందరి నోటా ఆయన మాటే

**తాళ్లపూడి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** తాళ్లపూడి మండలంలో అధికారపార్టీ పేరు చెప్పి అనుమతులు లేకుండా మట్టి అక్రమ రవాణా, యేటి గట్టును కట్ చేసి రహదారులు ఏర్పాటు చేయటం, ఎత్తైన కొండలను తవ్వి నిలువెత్తు గోతులు; పూడ్చి వేయటం, ల్యాండ్ కన్వెర్షన్ లేకుండా పంట పొలాలను పూడ్చి ఇంటి స్థలలుగా మార్చి వేయటం వంటి పనులు చేపడుతున్నారు. అధికార పార్టీకి చెందిన వారే ముందుండి ఈ పనులు చెయ్యటం వల్ల అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. సుమారు గత 10 రోజులుగా తాళ్లపూడి మండలం లో ఎర్రమట్టి ని విచ్చల విడిగా, బాహాటం గా; పట్టపగలే తొలేస్తున్నారు. వైసిపి కి చెందిన వ్యక్తులు పిర్యాదు చెయ్యటం తో కొన్ని చోట్ల తాత్కాలికంగా తవ్వకాలు నిలిపి వేశారు. మండల పరిధి లోని తుపాకుల గూడెం ప్రాంతంలో గల మట్టి కొండను, చింతలపూడి ఎత్తి పోతల పథకం కాల్వ రక్షణ గోడ మట్టి, ఇలా ఒకటని కాకుండా లారీ లతో పెద్ద ఎత్తున మట్టి ని; పెద్ద పెద్ద లారీలతో బాహాటం గా తరలించే స్తున్నారు. ప్రక్కిలంకలో గల రెవిన్యూ మరియు ప్రభుత్వ కార్యాలయానికి అతి సమీపం లో గల చెరువును పూడ్చి, సుమారు ఎకరం పొలం ఇంటి స్థలానికి అనువుగా మార్చి వేశారు.

దీనితో ఆగక ఏటిగట్టు నుండి నేరుగా ఆ స్థలం లోకి వెళ్లేందు కు ఎటువంటి అనుమతి లేకుండా; పి.డబ్ల్యూ.డి స్థలాన్ని సైతం పూడ్చి వేయటాన్ని గుర్తించి రెవిన్యూ, పోలీస్ అధికారులు రంగం లోకి దిగారు. గతం లో కూడా ఇటువంటి ఆరోపణలు రావటం తో అధికారులు నామ మాత్రంగా నోటీస్ లిచ్చి మమ అనిపించారు. ఆటువంటి స్థలాల్లో ఒక సినిమా రంగానికి చెందిన వ్యక్తి భూములు కూడా ఉన్నాయి. ఎన్డీయే ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఇటీవల చేపట్టిన అక్రమ తవ్వకాలు విషయం లో నిర్వాహకులు మాత్రం తమ వెనుక పెద్దాయన ఉన్నారని, ఆయన చెప్పారని చెప్పటం తో అధికారులు చర్యలు అంతన్త మాత్రం ఉన్నాయన్నది నగ్న సత్యం.

**అనుమతులుంలేకుంటే కఠిన చర్యలు తహశీల్దార్ రవీంద్రనాథ్ హెచ్చరిక :** తాళ్లపూడి మండలం లో జరుగుతున్న మట్టి తవ్వకాలపై తాళ్లపూడి తహశీల్ధార్ మాట్లాడుతూ మట్టి తవ్వకాలకు, స్థలాలు పూడ్చేందుకు అనుమతులు తీసుకోవాలని హెచ్చరించారు. కాగా ప్రక్కిలంక వి.ఆర్.ఓ విజయ కుమారి, తాళ్లపూడి ఏ.ఎస్సై ప్రసాద్ లు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఏటిగట్టు పుడ్చివేత పనులను సందర్శించారు. వాటిని నిలుపు దల చేసినట్లు వారు తెలిపారు. అనుమతులు చూపి పనులు చేసుకోవాలని పేర్కొన్నామని వి.ఆర్.ఓ.; తెలిపారు.

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో

# పేదల భూములు సురక్షితం





● దోచుకునేందుకే ఇటువంటి చట్టం తెచ్చిన జగన్ – ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆలమూరు, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** (మనం ప్రతినిధి) జగన్ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో పేదల భూములు సురక్షితంగా ఉంటాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ఈరోజు జరిగిన ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజులపాలనలో పేదల భూముల దోచుకునే విధంగా జగన్ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం ద్వారా ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు పాలించే ప్రజా పాలన కూటమి ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్ పై సంతకం, పెన్షన్ పెంపు వెయ్యి నుంచి నాలుగు వేలకు, మొదటి తారీఖునే ఉద్యోగులకు జీతాలు అందేలా చూడటం కూటమి ప్రభుత్వ విజయాలని సత్యానందరావు అన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. వంద రోజుల పాలనలో పేదల భూములను హరించే విధంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేసినందున దానికి నమూనాగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ దిష్టి బొమ్మను సత్యానందరావు బాణంతో తగులబెట్టారు. అనంతరం గ్రామంలో జరిగిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో దంగేటి చంద్రకళ భాపానియ్యా, మెర్ల సత్యవతి గోపాలస్వామి, నాగిరెడ్డి స్వామి, సూరపరెడ్డి సత్య, బల్ల హరికృష్ణ, మార్గాన సత్తిబాబు గౌడ్, జోంపోలు వెంకటరావు, జోంపోలు నాగేశ్వరరావు, అనుసూరి ఆంజనేయులు, ఆకుల రామకృష్ణ, సుఖమాల రాముడు, సుంకర స్వమన్నా, ఆకుల అన్నవరం, నైనాలా శ్రీరామచంద్రమూర్తి, సుంకర కామరాజు, మద్ది పట్టాభి, మెర్ల శ్రీను, అదేంటీ శ్రీను, గుత్తుల ఆంజనేయులు, వెన్న భీమశంకరం, పాలకొల్లు రాంబాబు, తొరటి వెంకన్న, సొమ్ము శ్రీనివాస్, నాగిరెడ్డి మహేష్,నక్క కరుణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతోంది

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** నాయకుల్లా కాదు సేవకుల్లా పని చేస్తున్నామని అందుకే ఇది మంచి ప్రభుత్వం అని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య తెలిపారు. గురువారం వత్సవాయి మండలం కంభంపాడు గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో తాతయ్య పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే తాతయ్య ఇంటింటికి తిరుగుతూ 100 రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అందించనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగాప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మొక్కను నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభలోఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజా సంక్షేమమే పెద్దపీటగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని మీరంతా ఆశీర్వదించాలని కోరారు. 100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందని తెలిపారు. వృద్ధులకు, అవ్వ తాతలకు పించన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. దివ్యాంగులకు పెన్షన్ రూ.6000 కు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం తెచ్చినప్రజల ఆస్తులను బక్షించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీను ప్రకటించడం, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటిన్ లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకం చేపడుతున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ అన్ని పథకాలు త్వరలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.ఎస్ యూనిట్, ఆంధ్రా హాస్పిటల్ వారి సౌజన్యంతో హెల్త్ క్యాంపు



**మైలవరం, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఎన్ .ఎస్.ఎస్ యూనిట్ మరియు ఆంధ్రా హాస్పిటల్ వారి సౌజన్యంతో రెండు రోజులు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి బి.పి, సుగర్, కిడ్నీ, హార్ట్ , అమరావతి సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారిచే కంటి పరీక్షలు మరియు దుహిత దంత వైద్యశాల వారిచే డెంటల్ లకు సంబందించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ .కె.అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆరోగ్య పరంగా వివిధ రకాల క్యాంపు లను యన్.యస్.యస్.యూనిట్ ద్వారా నిర్వహిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలు వారికి ఆరోగ్య రక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఆంధ్రా హాస్పిటల్ డైరెక్టర్ .ఏ.అచ్యుత బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యము ఎంతో ముఖ్యమని, మనకి ఆరోగ్యపరంగా ఏదయినా సమస్య తలెత్తినపుడే కాకుండా, ముందుగానే ఆరోగ్యానికి సంబంధించిన తరచుగా అందర్నీ వేధిస్తున్న బి.పి, సుగర్, కిడ్నీ, హార్ట్ సమస్యలకు సంబంధించి పరీక్షలను చేపించుకొని తగు జాగ్రత్తలను తీసుకోవాలని మరియు అలాగే ప్రతి ఒక్కరు తమ దినచర్యలో ఎక్సరసైజ్, యోగా, వాకింగ్ లాంటి అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకొంటూ మరియు రోజుకు 7 నుండి 8 గంటల నిద్రను అలవర్చుకొంటే మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ .కె.అప్పారావు, డీన్స్ , వివిధ విభాగాధిపతులు, ఎన్ .ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ .బి.శివ హరి ప్రసాద్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు అనంతరం దుహిత దంత వైద్యశాల ఎన్ .శశిధర్ ,ఎమ్ డి ఎస్, అమరావతి సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి . ఎన్ .వేణు, ఎమ్ ఎస్ (అప్తమాలజి),.ఏ.అచ్యుత బాబు తమ హాస్పిటల్ వైద్య సిబ్బంది తో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కి పరీక్షలను నిర్వహించారు.

## పై జామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమెజాన్ ఇండియా ఎకో హ్యాకథాన్

**గాంధీనగర్, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, పై జామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఎకో హ్యాకథాన్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ప్రధానమంత్రి 'లైఫ్' క్యాంపెయిన్‌తో సమలేఖనం చేయబడిన ఈ హ్యాకథాన్,;సాంకేతికత, సృజనాత్మకత ద్వారా పర్యావరణ సమస్యలను పరిష్కరించే వారిగా విద్యార్థులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటకతో సహా 14 రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 6వ తరగతి నుండి;12వ తరగతి వరకు పాఠశాల విద్యార్థులు;ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానించబడ్డారు.

## నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ



**మైలవరం, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ప్రైమరీ హెల్త్ సెంటర్ స్టాఫ్ ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ మాత్రలు అందజేయుటము జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి నులిపురుగు నివారణ నివారణ మాత్రల ప్రాముఖ్యత మరియు ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రం చేసుకునేటువంటి విధానము మొదలగు ఆరోగ్య సంబంధ విషయములు గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారుగా 148 విద్యార్థిని, విద్యార్థులు ఈ మాత్రలని మేజర్ మన్నే స్వామి మరియు కళాశాల సిబ్బంది సమక్షంలో తీసుకోవడం జరిగింది.

## జర్నలిస్టు ఏసుదాసుకి మాతృవియోగం



**ఆలమూరు, సెప్టెంబర్ 26 మనం ప్రతినిధి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం లోని చొప్పెళ్ళ గ్రామానికి చెందిన అఖండ భూమి విలేఖరి యర్రంశెట్టి ఏసుదాసుకి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి పుల్లమ్మ (79) బుధవారం రాత్రి అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. పుల్లమ్మకు భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారిలో అందరికంటే పెద్ద కుమారుడు ఏసుదాసు. అయితే తల్లి పుల్లమ్మ మృతి చెందడం ఆ కుటుంబాన్ని మరింత శోకసంద్రంలోకి నెట్టింది. జొన్నాడ లోని గౌతమీ గోదావరి సమీపాన ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఏసుదాసు కుటుంబ సభ్యులను గ్రామంలో పలువురు పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

## సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి



**కాట్రేనికోన, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** సైబర్ నేరాలు పట్ల అందరూ తగిన జాగర్తలు తీసుకోవాలని ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ విద్యార్థులు కు సూచించారు. గురువారం అయన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కాట్రేనికోన ఎస్సై అవినాష్ కాట్రేనికోన గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మహిళ సంరక్షణ, డ్రగ్స్ దుర్వస్యనం వల్ల కలిగే నష్టాలు, ఆక్సిడెంట్స్ మీద అవగాహన, సైబర్ నేరాల మీద అవగాహన, బాలల మీద లైంగిక వేధింపులు,బాలికల భద్రత గురించి బాల బాలికలకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఐ అవినాష్ మరియ వారి సిబ్బంది కాట్రేనికోన గ్రామం జడ్పీ హైస్కూల్ హెడ్ మాస్టర్ మరియు సిబ్బంది మరియ గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు సిబ్బంధి పాల్గొన్నారు.

## కాణిపాకం దేవస్థానంనకు దుర్గ గుడి నుండి పట్టు వస్త్రాలు సమర్పణ



బ్రహ్మోత్సవముల సందర్బంగా కాణిపాకం వినాయక స్వామివారికి దుర్గ గుడి నుండి పట్టు వస్త్రాలు సమర్పణ



**విజయవాడ, సెప్టెంబర్ 25 మనం ప్రతినిధి :** ఈరోజు దుర్గ గుడి అధికారులు ఏఈఓ బి. వెంకట్ రెడ్డి మరియు వైదిక కమిటీ సభ్యులు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామీ దేవస్థానం చేరుకోగా కాణిపాకం ఆలయ ఈవో గురుప్రసాద్ ఆలయ మర్యాదలతో మేళ తాళాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం వీరు వినాయక స్వామివారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దుర్గ గుడి సిబ్బందికి కాణిపాకం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో గురుప్రసాద్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.

## ఫ్యాన్లు బహుకరణ

**కైకలూరు సెప్టెంబర్ 26 మనం ప్రతినిధి :** మండపల్లి మండలం లోకుమూడి గ్రామంలో పోలవరపు కిషోర్ జ్ఞాపకార్థం అతని కుమారుడు పోలవరపు శ్రీరామ్ అంగన్వాడి కేంద్రం 2కు ఏలూరు రోడ్ లోని పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న వెల్నెస్ సెంటర్కు ఒక్కొక్క సీలింగ్ ఫ్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

